WWW.EPAPER.MAHADAILY.COM
# మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
14-12-2025



8

ఎమ్మెల్యే పాయం ను మర్యాదపూర్వకంగా కలిసిన కలిసిన నూతన సర్పంచులు



8

## భద్రాచలం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం

భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ పాల్గొని మాట్లాడారు.



3

## కాంగ్రెస్ మద్దతుదారులపై దాడి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంక మల్లారం గ్రామపంచాయతీలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి మద్దతు పలికిన వారిపై ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తులు దాడి చేసిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.



## అడవిలోరహదారి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు మండలంలోని గుట్ట మల్లారం అటవీ ప్రాంతంలో ఇసుక నిర్వాహకులు అక్రమంగా వేసిన రహదారిపై విజిలెన్స్ అధికారులు గుట్టు చప్పుడు కాకుండా తనిఖీలు నిర్వహించారని ప్రచారం జోరుగా సాగుతోంది.

6



# సర్వం సిద్ధం

భద్రాద్రి బ్యూరో మహా

## నేడే రెండో విడత పంచాయతీ ఎన్నికలు

- ఖమ్మం జిల్లాలో ఆరు మండలాలు
- భద్రాద్రిలో ఏడు మండలాలకు పోలింగ్
- పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్ళిన సిబ్బంది
- ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్



భద్రాద్రి జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా పారదర్శకంగా స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.జిల్లాలోని ఏడు మండలాల్లో 155 గ్రామ పంచాయతీలకు సర్పంచ్, 1,392 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికల ప్రక్రియలో భాగంగా 16 గ్రామాల్లో సర్పంచ్ పదవులు, 386 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

4

Follow: @ANNTELUGU
14-12-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# రెండో విడత పంచాయతీ ఎన్నికలకు భారీ భద్రత ఏర్పాట్లు



**ఖమ్మం, మహా:** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 2 వేల మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. రెండో విడత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే పోలీస్ బలగాలు చేరుకున్నాయని అన్నారు. ప్రజల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే మండలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అడిషనల్ డిసిపిల పర్యవేక్షణలో పోలీసు బలగాలను మోహరించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న మండలల్లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు, 5 ఎఫ్ఎస్టీ బృందాలు, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా కొనసాగుతోందని పేర్కొన్నారు. డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా చేపట్టిన తనిఖీలలో సరియైన పత్రాలు లేని సుమారు 22 లక్షల రూపాయల నగదు, 12 లక్షల విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే 1059 బైండోవర్ కేసుల్లో 7129 మందిని బండోవర్ చేసినట్లు వివరించారు.

# అందుబాటులో ఉండని వైద్యులు




**బోనకల్లు మహా:** ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలో ఉన్న బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ వైద్యుల తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత సమయాల్లో వైద్యులు ఆసుపత్రికి హాజరు కాకపోవడం వల్ల చికిత్స కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేద ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ పీహెచ్‌సీకి వైద్యం కోసం వస్తుండగా, వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి వేచి చూసి నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు. చిన్న అనారోగ్యాలకే ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి రావడంతో ఆర్థిక భారం పడుతోందని పేర్కొంటున్నారు.ముఖ్యంగా గర్భిణీలకి, వృద్ధులకి, చిన్నారులకు సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడం మరింత ఆగ్రహానికి దారితీస్తోందని అంటున్నారు.ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు హాజరు కాని వైద్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈరోజు ఒక బాలుడు కాలుకి రేకు తగిలి కట్ కావడం తో వైద్యం కోసం బోనకల్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల రాగా ఆసుపత్రిలో డాక్టర్స్ ఎవరు అందుబాటులో లేని కారణంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా పంపించారు. బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి ని వివరణ కోరగా సెకండ్ శనివారం పబ్లిక్ హాలిడే కారణంగా డాక్టర్స్ రారు... ఎవరు..... అందుబాటులో ఉండరు స్టాఫ్ నర్స్ మాత్రమే అందుబాటులో ఉంటుందని వివరణ ఇవ్వడం జరిగింది.. దీనిపై పై అధికారులు విచారణ చేపట్టి ప్రజలకు రోగులకు వైద్యులు అన్ని సమయాలలో అందుబాటులో ఉండే విధంగా కృషి చేయగలరని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# మణుగూరులో దొంగల హల్చల్


## వెండి, నగదు, పట్టు చీరలు, ద్విచక్ర వాహనం చోరీ





**మణుగూరు, మహా:** మణుగూరులో దొంగల హల్చల్ కలకలం రేపింది. మణుగూరు సుందరయ్య నగర్‌లో నివాసం ఉంటున్న ధరణి అనే బెంగళూరు బేకరీ యజమాని ఇంట్లో శనివారం తెల్లవారు జామున గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరు లేరని గమనించిన దొంగలు తాళాలు పగులగొట్టి లోపలికి చొర బడ్డారు. ఇంట్లో ఉన్న బీరువాలు, కబోర్డులను తెరిచి ఇల్లంతా చల్లాచెదురుగా చేసి సుమారు కేజీన్నర వెండి వస్తువులు, రూ.20 వేల నగదు, 10 పట్టు చీరలు అపహరించారు. అంతేకాకుండా ఇంటి వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని కూడా దొంగిలించి పరారయ్యారు. శనివారం ఉదయం ఇంటికి చేరుకున్న యజమాని చోరీ విషయం తెలుసుకుని వెంటనే మణుగూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ దొంగల ఆచూకీ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా దొంగత నానికి పాల్పడిన వ్యక్తులు ఇంటి యజమాని మద్యం బాటిల్ను ఓపెన్ చేసి తాగి కాసేపు విశ్రాంతి తీసుకుని నిదానంగా దొంగలించిన వస్తువులను మూట కట్టుకొని వెళ్లినట్లుగా తెలుస్తోంది. దొంగలించిన స్కూటీ ద్విచక్ర వాహనాన్ని పట్టణంలోనే విజయదుర్గ లాడ్జి పక్కన వదిలి వెళ్లారు. చోరీ ఘటన తర్వాత ఆ ప్రాంతం వెతికి చూడగా వదిలేసిన ద్విచక్ర వాహనాన్ని కనుగొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన నూతన సర్పంచ్లు



**మణుగూరు, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలలో మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు, కర్క గూడెం మండలాలలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా ఘన విజయం సాధించిన ప్రజాప్రతినిధులు శనివారం మణుగూరు మండలంలోని ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వరులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయా మండలాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు తమ గెలుపుకు కృషి చేసిన ఎమ్మెల్యే పాయంకు పూల బొకేలు అందజేయగా.. మరికొందరు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరిన మెటిరీయల్‌ఏర్పాట్లును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**నేలకొండపల్లి, మహా:** మండలం లో ఆదివారం జరగనున్న పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 29 గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి ని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మండలం మొత్తం 28 బస్సులలో మెటిరియల్, సిబ్బంది ని తరలించారు, 33 మంది రిటర్నింగ్ అధి కారులు, 641 మంది ప్రెసిండింగ్ ఆఫీసర్స్, 8 మంది మైక్రో అబ్జర్వర్స్, 200 మంది పోలీసు సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నారు. మెటిరి యల్ పంపిణీ వద్ద ఏర్పాట్లు అ సంపూర్తిగా



ఉన్నాయని ఉద్యోగులు, సిబ్బంది ఆరోపించారు. ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ "యం. యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధులపై ఆరోగ్య శిబిరం

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాంధీ నగర్‌లో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు కోసం శనివారం ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ షుగర్, బీపీతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. షుగర్, బీపీ నిర్ధారణ అయిన వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని, రోజూ వ్యాయామం, ప్రాణాయామం చేయాలని, మానసిక వత్తిడిని తగ్గించుకోవాలని శిబిరంలో హాజరైన ప్రజలకు సూచించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి నాగమణి, ఆశా వర్కర్ రత్తమ్మలు పాల్గొన్నారు.

Follow: @ANNTELUGU
14-12-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కాంగ్రెస్ మద్దతుదారులపై దాడి

- ఇద్దరికి తీవ్ర గాయాలు..
- సర్పంచ్ రమేష్‌కు స్వల్ప గాయం
- లంక మల్లారం పంచాయతీలో ఘటన







**మణుగూరు, మహా** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లంక మల్లారం గ్రామపంచాయతీలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి మద్దతు పలికిన వారిపై ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తులు దాడి చేసిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మధ్యలో జోక్యం చేసుకున్న కాంగ్రెస్ సర్పంచ్ పూనెం రమేష్‌కు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి ములకల సుధీర్, నాగరాజులు స్థానిక రెస్టారెంట్ నుంచి ఇంటికి వెళ్తుండగా, లంక మల్లారం పంచాయతీ సర్పంచ్ స్థానానికి పోటీ చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి మంజు భార్గవి అనుచరులు శ్రీకాంత్, శ్రీను, వినోద్, నాగేంద్రబాబు దారి కాచి అడ్డగించారు. కాంగ్రెస్ అభ్యర్థి రమేష్‌కు మద్దతిస్తారా అంటూ గొడవకు దిగిన వారు దాడికి పాల్పడ్డారు. దాడి సమాచారం అందుకున్న కాంగ్రెస్ సర్పంచ్ పూనెం రమేష్‌తో పాటు సునీల్ అక్కడికి చేరుకొని వివాదాన్ని ఆపేందుకు ప్రయత్నించగా, వారిపైన కూడా దాడికి యత్నించారు. ఈ ఘటనలో సుధీర్, నాగరాజుల తలకు తీవ్ర గాయాలయ్యాయి. నాగరాజుకు తలపై ఎనిమిది కుట్లు, సుధీర్‌కు ఐదు కుట్లు పడినట్లు వైద్యులు తెలిపారు. వారిని వెంటనే మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మధ్యలో జోక్యం చేసుకున్న సునీల్, సర్పంచ్ రమేష్ లకు స్వల్ప గాయాలైనట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై బాధితుడు ములకల సుధీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. రాజకీయ కక్షలతోనే దాడి జరిగిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఘటనపై గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

# అల్లం నారాయణ సేవలు మరువలేనివి

- టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్
- ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు
- వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్లు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ జన్మదినం సందర్భంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ జ్యోతి వృద్ధ వికలాంగుల ఆశ్రమంలో టియుడబ్ల్యూజే(టీజేఎఫ్ హెచ్143) యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటుగా వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ముందుగా అల్లం నారాయణకు యూనియన్ నాయకులు సభ్యులు జర్నలిస్టులు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ మాట్లాడుతూ అల్లం నారాయణ ప్రెస్ అకాడమీకి చైర్మన్గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక సహాయం చేసినట్లుగా చెప్పారు. మీడియా వృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో అక్రిడేషన్ కార్డు కూడా జారీ అయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అతిపెద్ద మొత్తంలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత అల్లం నారాయణదే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కృష్ణ గోవింద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి షఫీ, టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, టెంజు ఉపాధ్యక్షులు పిట్టల రమేష్, జిల్లా కమిటీ రామకృష్ణ, నరేష్, దుర్గ, ప్రవీణ్, ఈశ్వర్, శేఖర్, వీరు నాయక్, రాజ్ కుమార్, రాందాస్, నాగరాజు, ఖాజా, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల వాగ్వివాదం

**మణుగూరు/అశ్వాపురం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వర్సెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య శనివారం తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ శ్రేణులు బెదిరింపులకు పాల్పడుతూ దాడులకు దిగుతున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు బొల్లినేని గణేష్, బొల్లినేని సురేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ర్యాలీగా అశ్వాపురం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ నేతల అరాచకాలను అరికట్టాలని, తమకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ నేత బొబ్బల నగేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్ వద్ద ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి వెంటనే అశ్వాపురం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఇరు వర్గాల నేతలతో మాట్లాడారు. వివాదం మరింత ముదరకుండా కాంగ్రెస్ శ్రేణులను అదుపులోకి తీసుకొని, బీఆర్ఎస్ శ్రేణులను స్టేషన్ పరిధి నుంచి తరలించారు. పోలీసుల జోక్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య నెలకొన్న ఉద్రిక్తత సద్దుమణిగింది. ఇటీవల గొల్లగూడెం పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ కైవసం కావడంతోనే ఈ వివాదం చెలరేగినట్లు స్థానికులు చెబుతున్నారు. అలాగే ఇరు పార్టీ నేతల మధ్య గత మూడు, నాలుగు సంవత్సరాలుగా విభేదాలు కొనసాగుతున్నాయన్న ప్రచారం కూడా ఉంది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు గ్రామంలో ప్రత్యేక పోలీసు నిఘా పెట్టామని ఈ సందర్భంగా సిఐ అశోక్ రెడ్డి తెలిపారు.






## స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

**ఖమ్మం, మహా:** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.నేడు (డిసెంబర్ 14న) రెండవ విడత గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేస్తూ, నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు (డిసెంబర్ 14) ఆదివారం రెండవ విడతలో జిల్లా నందు ఆరు మండలాల (ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కామేపల్లి) పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

## రెండో విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**ఖమ్మం, మహా:** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నేలకొండపల్లి మండలం ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క విధివిధానాలపై నేలకొండపల్లిలోని ఫంక్షన్ హాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ సాంబరాజు సిఐలు పాల్గొన్నారు.




Follow: @ANNTELUGU
14-12-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రెండో విడతకు సర్వం సిద్ధం

## పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్ళిన సిబ్బంది * ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా పారదర్శకంగా స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.జిల్లాలోని ఏడు మండలాల్లో 155 గ్రామ పంచాయతీలకు సర్పంచ్, 1,392 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికల ప్రక్రియలో భాగంగా 16 గ్రామాల్లో సర్పంచ్ పదవులు, 386 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. దీంతో మిగిలిన 138 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవులకు, 1006 వార్డులకు ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభించనుండగా అదే రోజున ఫలితాలు ప్రకటించేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది భద్రతా ఏర్పాట్లు మౌలిక వసతులను అధికారులు సిద్ధం చేశారు. రెండవ విడత ఎన్నికలు అన్నపురెడ్డిపల్లి, అస్వారావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ములకపల్లి, పాల్వంచ మండలాల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విడతలో మొత్తం 1,392 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2,11,892 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్..రెండో విడత ఎన్నికల సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లుగా కలెక్టర్ జితేష్ పాటిల్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు విద్యుత్ ఫర్నిచర్ తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉంచామని తెలిపారు.









ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, సీల్స్, ఓటర్ల జాబితాలు, ఫారాలు తదితర అన్ని ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే తరలించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరుకుని విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు మైక్రో అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారులకు ముందుగానే శిక్షణ అందించామని ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.భద్రతా పరంగా జిల్లా పోలీస్ శాఖతో సమన్వయం చేసి సున్నితమైన, అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని చెక్ పోస్టులు మొబైల్ ప్యాట్రోలింగ్ ద్వారా అక్రమ నగదు, మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కీలక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ ద్వారా ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఎన్నికల సిబ్బంది అందరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ సహకరించాలని కోరారు. జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.

## స్పానర్ గుర్తుకు ఓటు హీరాలాల్ గెలుపు చరిత్రకు మలుపు

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ హీరాలాల్ గెలుపు దిశగా ప్రయాణిస్తూ ప్రజల మద్దతును చోరగట్టుకొని విస్తృతంగా ప్రచారం చేస్తూ హిరాలాల్ గెలుపు చరిత్రకు మలుపు అనే నినాదంతో ప్రచారం జోరుగా కొనసాగుతుంది. అలాగే గ్రామస్తులు సైతం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు తన ప్రధాన అనుచరుడిగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న హీరాలాల్ నాయక్ ను గ్రామస్తులు ఐక్యరాగంతో ఏకమై జోరుగా ప్రచారం నిర్వహిస్తూ స్పానర్ గుర్తుపై ఓటు వేసి అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ఓటర్లను కోరుతున్నారు. కష్ట పడి పనిచేసే ప్రతివారికీ చిహ్నంగా స్పానర్ ఉపయోగపడలాడుతుంది అలాగే గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామా సమస్యలకు కావాల్సిన రిపేర్లను చేయడానికి స్పానర్ గుర్తుతో మీ ముందుకు వస్తున్నా నన్ను అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని గెలిపిస్తే గ్రామంలో ఉచిత మినరల్ వాటర్ అలాగే రోడ్లు ప్రజలకు కావాల్సిన పనులను ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తానని అలాగే మీ కష్ట కాలాలలో మీకు అండగా ఉంటాననీ నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.





## కిలారు మనోహర్‌ను అభినందించిన మల్లు నందిని

### మధిర క్యాంపు కార్యాలయంలో కలిసిన నూతన పాలక వర్గం

**చింతకాని, మహా:** చింతకాని మండల కేంద్రం లోని గ్రామ పంచాయితీ కి నూతనంగా ఎన్ని కైనా పాలక వర్గం శనివారం నాడు మధిర క్యాంపు కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిసిన చింతకాని సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారు మనోహర్ బాబు మరియు ఉప సర్పంచ్ కోల ఉమ రాణి మరియు వార్డు సభ్యులు.మల్లు నందిని విక్రమార్క నూతనంగా ఎన్నికైన పాలక వర్గం సభ్యులని శాలుతో సన్మానించి అభినందించి మాట్లాడుతూ చింతకాని మండల కేంద్ర గ్రామ పంచాయితీ అభివృద్ధికి అన్ని విధాలుగా సాయ సహకారాలు అందిస్తామని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీ తో సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకోవడం వల్ల చింతకాని లో పార్టీ ఎదుగు దాలకు మంచి వాతావరం ఏర్పడింది అని కిలారు మనోహర్ బాబు కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కిలారు బాబూరావు,కోల ఉమ రాణి నాగేశ్వరరావు,షేక్ రహ్మతుల్లా,గంధసిరి లలిత,వేముల కొండలరావు,పొనుగోటి బాబు,మాతంగి నాగరాజు పాల్గొన్నారు.



# గెలుపుకై విస్తృత ప్రచారం

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం కొత్త తండా (పి) గ్రామపంచాయతీ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్య గీత గెలుపుకై గ్రామంలో జోరుగా ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జోరుగా సాగుతున్న ప్రచారం

- కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం
- తల్లాడలో రఘుపతి రెడ్డి విస్తృత ప్రచారం
- ప్రచారంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి



**తల్లాడ, డిసెంబర్, 13 (మహా ):** ఖమ్మం జిల్లా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీనియర్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగడాల లచ్చిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విస్తృతంగా ప్రచారం అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ *సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతోప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలు, ప్రజల సక్రమంగా ఉపయోగించుకుంటున్నారని ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు*ఉచిత బస్సు, *రైతులకు రుణమాఫీ, 500 *రూపాయలు బోనస్, డాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, చీరలు,తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని మీ అమూల్యమైన ఓటు ముద్రను కత్తెర గుర్తుపై వేసి గెలిపించవలసినదిగా తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా నూతనకల్ మాజీ ఎంపీటీసీ, వైరా మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి కాంగ్రెస్ కు మంచి స్పందన వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలలో అమితంగా చేరువయ్యాయని ప్రజలందరూ కూడా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని మీ అమూల్యమైన ఓటు ముద్రను కత్తెర గుర్తుపై అత్యధిక మెజార్టీతో రఘుపతి రెడ్డి గెలుపొందటం ఖాయమని అన్నారు. సీనియర్ నాయకుడుగా ఆయనను గెలిపించి అభివృద్ధి పథకాలను తల్లాడకు తెప్పించుకోవాలని, మేజర్ పంచాయతీలో ఉన్న ఓటర్లందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి మీ ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, అప్పారావు, తొండపు వెంకటకృష్ణ, రేగళ్ల పుల్లారెడ్డి, డబ్బులు అప్పిరెడ్డి, పైల గోపాల్ రెడ్డి, హక్కుల గౌతంరెడ్డి, దగ్గుల భరత్ రెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమం







**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని మొరంపల్లి బంజర లో ఆర్ బి ఓ కొత్తగూడెం ఆర్ ఎం ఎం సత్యనారాయణ ఆదేశాల మేరకు అన్నదాత మహోత్సవ వారోత్సవాలు ఉదయం 9 గంటలకు ఎస్బిఐ బూర్గం పహాడ్ బ్యాంక్ వారిచే మొరంపల్లిబంజర గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్రాంచ్ మేనేజర్ కే ప్రద్యుమ్న మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముక రైతే అని దేశాన్ని పోషించే చేతులకు అభివందనాలు తెలియజేస్తూ జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు, రైతులను ఉత్పత్తి దారుల నుండి ప్రాసెసర్లుగా మార్చడం రైతుల ఆకాంక్షను నెరవేర్చడం వంటి అంశాల గురించి కూలంకషంగా మాట్లాడుతూ.. వాటికి ఎస్బిఐ బూర్గంపహాడ్ బ్రాంచ్ కి సంబంధించిన పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. అలాగే రైతులు ఎప్పుడు వేసే పంటలు కాకుండా అధిక లాభాలు వచ్చే చేపల పెంపకం, పామాయిల్ సాగు వంటి పంటలపై అడగులు వేయాలని వాటికి మా పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. అలాగే పంట రుణాలను సకాలంలో చెల్లించి సరైన టైంలో రెన్యువల్ చేసుకుని వాటి ద్వారా వచ్చే లాభాలు పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి మాట్లాడుతూ.. తాను ప్రస్తుతం చేపల పెంపకం మొదలు పెట్టానని అలాగే మీరు కూడా బ్యాంకు వారిని సంప్రదించి అటువైపుగా అడుగులు వేయాలని బూర్గంపహాడ్ శాఖ వారు అన్ని విధాలుగా మనకు సహాయ సహకారాలు అందిస్తారు అని తెలియజేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కే ప్రద్యుమ్న, ఫీల్డ్ ఆఫీసర్ డి కిషన్ రావు, ఎఫ్ ఓ ఎస్ బి ప్రవీణ్ కుమార్, గ్రామ ఆదర్శ రైతు జి నర్సిరెడ్డి చేతుల మీదుగా గ్రామంలో పది మంది రైతులకు చిరు సత్కారం చేయడం జరిగిందిఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన గ్రామఅధికారులు,పెద్దలు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# పాముల కాశమ్మ కత్తెర గుర్తుకి ఓటు వేసి గెలిపించాలి



**తల్లాడ, మహా:** తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పర్యటించి అంజనాపురం గ్రామ ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లో అనేక కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేపట్టిందని రాబోయే మూడు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు వల్ల బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు చాలా సంతోషంగా ఉంటున్నారని చెప్పడం జరిగింది. ఇంతటి మహోన్నత కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని అంజనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాముల కాశమ్మ కత్తెర గుర్తుకి ఓటు వేసి గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ , తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని ప్రభాకర్ రావు , జక్కంపూడి కిషోర్, అంజనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# అడవిలో రహదారి

- గుట్ట మల్లారం ఇసుక మాఫియాపై విజిలెన్స్ కన్ను..?
- రహదారికి అడ్డంగా అటవీశాఖ జీప్..
- ఇసుక లారీలకు అనుమతి ఇవ్వాలని వినతి.. అనుమతి లేదన్న ఎఫ్ డీఓ

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు మండలంలోని గుట్ట మల్లారం అటవీ ప్రాంతంలో ఇసుక నిర్వాహకులు అక్రమంగా వేసిన రహదారిపై విజిలెన్స్ అధికారులు గుట్టు చప్పుడు కాకుండా తనిఖీలు నిర్వహించారని ప్రచారం జోరుగా సాగుతోంది. రిజర్వ్ ఫారెస్ట్‌లో భారీ యంత్రాలతో చెట్లు తొలగించి రహదారి నిర్మించిన వ్యవహారంపై అధికార యంత్రాంగం మౌనం వీడుతుందా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇసుక వ్యాపారులు పెద్ద ఎత్తున అటవీ మార్గంలో రహదారులు నిర్మిస్తున్న సమయంలో స్పందించని అటవీశాఖ అధికారులు కొత్తగా చర్యలకు ఉపకరించడం చర్చనీయాంశంగా మారింది. ఇందులో భాగంగానే తాత్కాలికంగా అటవీ శాఖ జీపును రహదారికి అడ్డంగా పెట్టి లారీల రాకపోకలను అడ్డుకున్నారన్న చర్చ జరుగుతోంది.

## విజిలెన్స్ తనిఖీలు..? వివరాలు గోప్యం..?

మణుగూరు మండలం గుట్ట మల్లారం ప్రాంతంలో ఇసుక లారీల రాకపోకల కోసం అటవీ భూమిని ఆక్రమించి రహదారి వేసిన అంశంపై విజిలెన్స్ అధికారులు పరిశీలన చేపట్టారన్న ప్రచారం సాగుతోంది. అయితే తనిఖీల్లో ఏమి బయటపడిందన్న వివరాలను ఇప్పటివరకు అధికారికంగా వెల్లడించలేదు. ఈ విషయంపై అటవీశాఖ అధికారులు కూడా ఏమీ మాట్లాడకపోవడం విశేషం.

## పేదల గుడిసెలు పీకేయండి.. ఇసుక లారీల రహదారికి ఓకేనా..?

గోదావరి ప్రభావిత ప్రాంతమైన మణుగూరు కమలాపురంలో



నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే తొలగిస్తామని అటవీ శాఖ అధికారులు హెచ్చరిస్తుండడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. అదే సమయంలో గుట్ట మల్లారం అటవీ ప్రాంతంలో ఇసుక లారీల కోసం భారీ డోజర్లు, యంత్రాలతో అడవిని నరికి రహదారి నిర్మించినప్పుడు అటవీ శాఖ ఎందుకు నోరు మెదపలేదన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

## జిప్ అడ్డుపెట్టారు.. ఇప్పటిదాకా ఏం చేశారు

గుట్ట మల్లారం అటవీ ప్రాంతంలో చెట్లను తొలగించి కొత్తగా ఏర్పాటు చేసిన రహదారి మీదుగా ఇసుక లారీలు వెళ్లకుండా శనివారం అటవీ శాఖ అధికారులు ఆ శాఖ జిప్ అడ్డుపెట్టారు. గుడిసెలు వేసుకున్న పేదలపై, వంట చెరుకు కోసం ఎండు కట్టలు ఏరుకున్న వారిపై కేసులు పెట్టిన అధికారులు.. ఇసుక లారీల కోసం అడవిని నాశనం చేసిన సమయంలో మాత్రం ఎందుకు చర్యలు తీసుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.


## రాజుపేట గుట్ట వెనుక కూడా అదే కథ..



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గుట్ట వెనుక భాగంలోనూ అడవిని నరికి రహదారి వేసిన ఘటనపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ ప్రాంతంలోనూ చెట్లను తొలగించి ఇసుక లారీల కోసం రహదారులు వేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ అనుమతి ఉందంటూ.. అటవీ అభివృద్ధి పేరున ఇన్నాళ్లు ఇసుక లారీల నుంచి వసూలు చేసిన నగదు ఎవరి జేబుల్లోకి వెళ్లిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఎఫ్‌డీఓ కార్యాలయం ఎదుట ధర్నా..

ఇసుక లారీలను నిలిపివేయడాన్ని నిరసిస్తూ మణుగూరు ఎఫ్‌డీఓ కార్యాలయం ఎదుట ఇసుక సొసైటీ సభ్యులు శనివారం ధర్నా నిర్వహించారు. అన్నారం, చిన్నరాయిగూడెం ఇసుక సొసైటీ సభ్యులు లారీల రాకపోకలకు అవకాశం కల్పించాలని ఎఫ్‌డీఓకు వినతిపత్రం అందజేశారు. అయితే రాజుపేట, గుట్ట మల్లారం అటవీ ప్రాంతాల్లో ఇసుక లారీలకు ఎలాంటి అనుమతులు



లేవని ఎఫ్‌డీఓ సయ్యద్ మక్సుద్ స్పష్టం చేశారు. అందుకే రెండు మార్గాలను మూసివేశామని తెలిపారు.

### చట్టం ఎవరికో ఒకరికి మాత్రమేనా..?

**రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్రభుత్వ అనుమతి లేకుండా రహదారి నిర్మాణం జరగడం ఎలా సాధ్యమైందన్న అంశంపై జిల్లా యంత్రాంగం, అటవీ శాఖ స్పష్టత ఇవ్వాలని మేధావులు, రాజకీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అటవీ భూములపై ఎలాంటి ఉత్తర్వులు చెల్లవన్న విషయం అధికారులకు తెలియదా? అన్న ప్రశ్నలు ప్రజల్లో ఉత్కంఠను పెంచుతున్నాయి. ఏ ప్రాంతంలోకి పరిశీలించిన నిరుపేదలపై చర్యలకు వెంటనే ఉపక్రమించే అటవీ అధికారులు ఇంత జరుగుతున్న ఎందుకు మోనోపాధించారు తెలియాల్సి ఉందంటూ రాజకీయ నేతలు విమర్శిస్తున్నారు.**

---

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించండి

**దమ్మపేట, మహా:** రెండవ ఫేజ్ లో జరగనున్న స్థానిక పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసు యసై సాయికిషోర్ రెడ్డి కోరారు. ఈ మేరకు స్థానిక పోలింగ్ బూత్ ల వద్ద ఆయన శనివారం బూత్ ఆఫీసర్ లతో మాట్లాడారు. ఇప్పటికే మండలంలోని 31 పంచాయతీ లకు ఎన్నికల సామాగ్రి చేరవేయడం జరిగిందన్నారు. 200మంది పోలీసు సిబ్బందిని నియమించామని ,మండలంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బంధోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పంచాయతీ లో 144 సెక్షన్ అమలులో ఉందని ,దయచేసి ఎవరూ కూడా అతిక్రమించ వద్దని కోరారు. 100 మీటర్ల లోగా వాహనాలు పార్కింగ్ చేయడం లేదా దుకాణాలు ఏర్పాటు వంటివి చేయకుండా ఉండాలని కోరారు.



# చిన్నబ్బాయి గెలిపే ధ్యేయం

**తల్లాడ, మహా:** నారాయణపురం గ్రామం లో ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం .వీరమోహన్ రెడ్డి సిపిఎం నాయకులు గుంటుపల్లి వెంకటయ్య తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిడిపి పార్టీ బలపరిచిన



బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) బ్యాటు గుర్తును గెలిపించాలని కోరుతూ, నారాయణపురంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెరిక నాగేశ్వరావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండలంలో చేసిన అభివృద్ధి పనులే నన్ను గెలిపిస్తాయని మండలంలో ఏ గ్రామానికి వెళ్లిన బిఆర్ఎస్ ప్రభుత్వ పనులే గెలిపిస్తాయని ముక్తకంఠంగా ఓటర్లకు తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెం.వీర మోహన్ రెడ్డి, గుంటుపల్లి వెంకటయ్య మాట్లాడుతూ మా పార్టీకి జన స్పందన బాగుంది అని, బీసీ లకి రేవంత్ రెడ్డి ప్రకటించిన 42% ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన మా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బీసీలకు సీటును కచ్చితంగా ఇవ్వాలని ఇవ్వడం జరిగింది. బ్యాటు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ ఎస్, టిడిపి కార్యకర్తలందరూ కూడా సిద్ధంగా ఉండాలని ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటును వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి చలపతి రెడ్డి, పొట్టేటి పెద్ద పుల్లారెడ్డి, రెడ్డెం గోవర్ధన్ రెడ్డి, పొట్టేటి శ్రీనివాస్ రెడ్డి, వేమిరెడ్డి నాగిరెడ్డి, పరుచూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న స్థానికం

## మైకులతో మారుమోగుతున్న పల్లెలు

## కాంగ్రెస్‌కు రెబల్స్ బెడదరెబల్స్ సైతం ఎమ్మెల్యే పోటోతో ప్రచారం

**కారేపల్లి, మహా:** పంచాయతీ ఎన్నికల ప్రచారంతో ముమ్మరం తో పల్లెలు రాజకీయం వేడెక్కుతుంది. ఎత్తులు పై ఎత్తులతో అభ్యర్థులు విచిత్రమైన పొత్తులతో సాగుతున్నారు. చిన్న పల్లెలో సైతం ప్రచారానికి



ఆటో మైక్ ప్రచారానికి ప్రాముఖ్యత ఇస్తుండటంతో మైకులు హోరుతో గ్రామాలు మారుమోగుతున్నాయి. మాస్ ప్రచారంతో పాటు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం సాగిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. పంచాయతీ శివారు గ్రామాల మధ్య ఐక్యత అనే నినాదంతో సర్పంచ్ పదవీ దక్కించుకోవటానికి అభ్యర్థులు తీవ్రప్రయత్నాలు సాగిస్తుండగా ప్రత్యార్థులు వాటిని గండి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ బెడదను ఎదుర్కొంటుంది. సర్పంచ్ అభ్యర్ధిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచించిన వ్యక్తి తో పాటు రెబల్స్ అభ్యర్థులు కూడా ఎమ్మెల్యే ఫోటోతో పాటు కాంగ్రెస్ నాయకులు పోటోలతా ప్రచారం చేస్తూ ఎన్నికల రంగాన్ని రక్తికట్టిస్తున్నారు. గాదెపాడు కేలోత్‌సూర్యకుమార్ అయితే కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), బీజేపీ మద్దతుతో అంటూ బ్యానర్లు, పోస్టర్లతో ప్రచారం సాగిస్తున్నాడు.

మహా పత్రిక
ANN తెలుగు

# బిజెపి పార్టీనీ ఆదరించండి

## కేంద్ర ప్రభుత్వాన్నిధులతోనే పంచాయతీల పాలన

## బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

**తల్లాడ, మహా:** ఖమ్మం జిల్లా తల్లాడ మేజర్ పంచాయతీలోని పలు వార్డులకు సర్పంచ్ అభ్యర్థికి సంబంధించిన ప్రచారంలో శనివారం బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు తల్లాడ మండల అధ్యక్షులు చల్ల నాగులుతో కలిసి పాల్గొన్నారు. తల్లాడ పంచాయతీలోని 5వ వార్డ్ లోని వేము రజితను గెలిపించాలని విద్యావంతులకు పట్టం కడితే పంచాయతీ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పలువార్డులలో అభ్యర్థుల విజయం కాంక్షిస్తూ ఓటర్లను ఓట్ల అభ్యసించారు. గడపగడపకు పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులతోటే సాధ్యమని పంచాయతీకు నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతాయని తెలిపారు. ప్రస్తుతం రేషన్ దుకాణాలు నుంచి అందుతున్న రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వాలలో నడిచే పలు పథకాలు కేంద్ర ప్రభుత్వం నిధులతో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు తమ పేరును ప్రస్తావిస్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. పంచాయతీ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులకు గెలిపించి పంచాయతీల యొక్క అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని ఓటర్లను కోరారు. పంచాయతీల యొక్క అభివృద్ధి సాధ్యమని ధన ప్రభావానికి లొంగకుండా న్యాయం చేసే



అభ్యర్థులను ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సర్పంచ్ అభ్యర్థి చల్లా నాగులు, ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్, పార్టీ ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్ మేము రజిత కార్యదర్శి చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, సత్తుపల్లినియోజకవర్గ నాయకులు సంగీతం సాయి చంద్, పులి వెంకటేశ్వర్లు, చౌడా నాగేశ్వరరావు, నరసింహారావు, పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా: కోడూరు ఉమాదేవి



**తల్లాడ, మహా:** గొల్లగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర పార్టీ సర్పంచ్ అభ్యర్థినిగా కోడూరు. ఉమాదేవి, ఆరో వార్డ్ అభ్యర్థిగా బొగ్గుల. కృష్ణవేణి ను ఆ గ్రామ నాయకులు సంయుక్తంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల సంఘం వారు ఇతనికి ఉంగరం, గౌను గుర్తును కేటాయించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో నిగర్వి, మృదు స్వభావి, పెద్దలపట్ల గౌరవం కలిగిన వ్యక్తి. ముఖ్యంగా గ్రామస్తులు మన గ్రామంలో విద్యావంతుణ్ణి, ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తిని ఎన్నుకోవాలని, ముక్తకంఠంగా ఈ వ్యక్తి పేరు చెప్పి గ్రామ నాయకులందరినీ ఒప్పించడం జరిగింది. ఇట్లాంటి విద్య వంతుడైన నాయకురాల్ని ఎన్నిక చేసుకోవడం వల్ల గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజలందరూ కొనిట్టడం జరిగింది. సర్పంచి అభ్యర్థి విజయంతో పాటు తదితర వార్డు మెంబర్లు కూడా గెలిపించుకోవడం వల్ల గ్రామం మరింత అభివృద్ధి పదం వైపు నడుస్తుందని గ్రామ ప్రజలు కొనియాడారు.



# అఖిలపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

## విద్యావంతురాలు బోడ. మౌనిక అభ్యర్థిని ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి



**తల్లాడ, మహా:** వెంకన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో బోడ మౌనిక టిఆర్ఎస్ సీపీఐ సిపిఎం ఎమ్మార్పీఎస్ బిజెపి జనసేన పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం వల్ల గ్రామపంచాయతీ అభివృద్ధి పదం వైపు నడుస్తుందని గ్రామ ప్రజానీకం కొనియాడుతున్నారు. అదేవిధంగా గ్రామంలో మౌలిక వసతులు సిసి రోడ్లు డ్రైనేజీలు ఇందిరమ్మ ఇల్లు తదితర అంశాలు ఉపాధి కల్పనకై కృషి చేస్తుందని ప్రజలందరూ ముక్తకంఠంగా తెలియజేయడం జరిగింది. గ్రామంలో విద్యావంతురాలను ఎన్నిక చేసుకోవడం వల్ల గ్రామాల స్వరూపం, భౌగోళిక మార్పులు అభివృద్ధి పరచడంలో స్థానిక ఎమ్మెల్యే ద్వారా మంత్రుల ద్వారా తన వంతు కృషి చేస్తుందని గ్రామ కాంగ్రెస్ పెద్దలు వెల్లడించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో వీధిలైట్లు, గ్రంథాలయాలు, రూపకల్పన ద్వారా అక్షరాస్యత శాతం పెంచుకోవడం వల్ల గ్రామం అభివృద్ధి పదం వైపు బాటలు వేయడం జరుగుతుంది అని గ్రామ ప్రజలందరూ సమిష్టి నిర్ణయంతో ఏమని గెలిపించాలని మనస్పూర్తిగా కోరుకోవడం జరుగుతుంది.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని మాదారం వీఎస్పి టౌన్షిప్ లో గల డిఏవి పాఠశాలలో 200102 విద్యా సంవత్సరానికి చెందిన టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ,తాళాలు, చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాతికేళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఓకే వేదికపై చేరుకొని ఆత్మీయ ఓకే వేదికపై చేరుకొనిసమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా చాలా కాలం తర్వాత కలుసుకున్న స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు,మెమంటోలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ప్రస్తుతం 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు చన్నంగల గడ్డ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బోయిన ముత్తయ్య వితరణగా ప్యాడ్లు,పెన్నులు,పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.నరసింహారావు, పూర్వ విద్యార్థులు పి.రమ్య, మధులత,పద్మజ,సునీల్,రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దగ్గుల అనితను గెలిపించండి



**తల్లాడ, మహా:** తల్లాడ మేజర్ గ్రామపంచాయితీ 4 వ వార్డు మెంబర్ గా టిడిపి బలపరిచిన బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి దగ్గుల. అనిత (రాజశేఖర్ రెడ్డి) గుర్తు గౌను పై ఓటు వేసి అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని 4 వ వార్డు ఓటర్స్ నీ అందరినీ కలిసి ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది.గతంలో దగ్గుల రాజశేఖర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా తల్లాడ సొసైటీ డైరక్టర్ గా అనేక సేవా కార్యక్రమాలు కూడా చేయడం జరిగింది.అందరికీ సు పరిచితులు అందరికీ తెలిసిన వ్యక్తి,తల్లాడ స్థానిక ప్రజలకుఅందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తూ పనిచేస్తానని ప్రజలకు వివరించడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఓటర్లు ఆలోచించాలి చదువుకున్న యువత గెలిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది. సబ్జెట్ మీద అవగాహన ఉన్న వ్యక్తి కాబట్టి అందరూ సర్పంచ్ కి బ్యాట్ గుర్తు పై ఓటు వేసి 4 వ వార్డు మెంబర్ దగ్గుల. అనిత కి గౌను గుర్తు పై ఓటు వేసి అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితోనే పినపాక పంచాయతీ కైవసం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాధం



**పినపాక, మహా:** మండల పరిధి పినపాక పంచాయతీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమిష్టి కృషితోనే కైవసం చేసుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాధం అన్నారు.పినపాక మండల కేంద్రం పినపాక లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అరిగెల అలివేలు, ఉప సర్పంచ్ బోడ తిరుపతి,పలువురు కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లను ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా గొడిశాల మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు మెంబర్ల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకుల కృషి మరువలేనిది అన్నారు. గత కొన్ని నెలలుగా తమ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకోవడానికి సీనియర్ నాయకులను కలుపుకొని యువ నాయకులు ప్రణాళిక రచించడంతోనే ఈ గెలుపు సాధ్యమైందన్నారు. పినపాక ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి సంబంధించి న ప్రచారం ప్రతి ఇంటికి చేరడంలో యువ నాయకుడు కోడి రెక్కల సాయికుమార్ పాత్ర ను కొనియాడారు. సాయికుమార్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా విస్తృత ప్రచారం నిర్వహించిందన్నారు. భవిష్యత్తు ఎన్నికల్లో ఇదే తరహాలో కష్టపడి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని భీమా వ్యక్తం చేశారు . యువతకు ప్రత్యేక అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సోంబోయిన చిన్న,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బాధ్యులు కోడి రెక్కల సాయికుమార్ ,పినపాక పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టెముక్కుల స్వతంత్ర రెడ్డి,వైఎస్సార్, సుంకరి సాంబశివరావు,యువ నాయకులు తోకల సాయి కుమార్ ,బోడ ఆరవింద్, పురుషోత్తం, కోడి రెక్కల సత్యం,సోంపేల్లి సతీష్,పిడియాల సారయ్య, ప్రణయ్,విశ్వరూపం,సోంపేల్లి ప్రశాంత్,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో పోటీ నుండి తప్పకున్న బీఆర్ఎస్ అభ్యర్థికాంగ్రెస్ రెబల్ అభ్యర్థికి మద్దతు




**కారేపల్లి, మహా:** సింగరేణి గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్కె.గౌసుద్దీన్ ఎన్నికల రంగం నుండి తప్పుకున్నారు. సింగరేణి గ్రామపంచాయతీలో 8 మంది పోటీ పడుతున్నారు. వీరిలో కాంగ్రెస్ పార్టీ నుండి నల్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వారిలో చెవుల చందు ఎన్నికల బరి నుండి తప్పుకోని ఎమ్మెల్యే ప్రకటించిన మేదరి వీరప్రతాఫ్‌కు మద్దతు ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి గౌసుద్దీన్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి పొలగాని శ్రీనివాస్‌కు మద్దతుగా తాను పోటీ నుండి విరమిస్తున్నట్లు, బీఆర్ఎస్ పార్టీ కూడా పొలగాని శ్రీనివాస్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక పోరుకు పునాదులు వేసుకున్న గౌసుద్దీన్ స్థానిక పోరు నుండి తప్పుకోని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థికి మద్దతు ప్రకటించటం చర్చానీశంగా ఉంది.

## సింగరేణి మండలంలో వైరా ఎమ్మెల్యే ప్రచారం


**కారేపల్లి, మహా :** సింగరేణి మండలం గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ మద్దతు దారుల గెలుపు కోసం వైరా ఎమ్మెల్మేయ మాలోత్ రాందాస్ నాయక్ శనివారం ప్రచారం నిర్వహించారు. చీమలపాడు. బాజుమల్లాయిగూడెం, పాటిమీదిగంపు, మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాలలో ఎమ్మెల్యే ప్రచారం చేసారు. కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యడ్లపల్లి సంతోష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## భద్రాచలం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం

**భూర్గంపాడు(భద్రాచలం):** మహా:భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘనంగా గెలిపించిన ప్రజలకు, అలాగే ఎన్నికల విజయానికి కష్టపడి పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని వారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, 1వ వార్డు మెంబర్ చెంచు సుబ్బారావు,2వ వార్డు మెంబర్ బొంబోతుల రాజీవ్,3వ వార్డు మెంబర్ బొంత రమణ,5వ వార్డు మెంబర్ నర్రా వాణి, 8వ వార్డు మెంబర్ పెద్దినేని లక్ష్మీ,9వ వార్డు మెంబర్ కారం సుజాత,10వ వార్డు మెంబర్ నిట్ట రాజు, 11వ వార్డు మెంబర్ భుక్య సుశీల, 12వ వార్డు మెంబర్ కారం దుర్గారావు, 13వ వార్డు మెంబర్ తాటి ఉదయ్ కుమార్,15వ వార్డు మెంబర్ సున్నం ఈశ్వరి,17వ వార్డు మెంబర్ సున్నం భూ లక్ష్మీ,18వ వార్డు మెంబర్ జాగ్గా కుమారి,19వ వార్డు మెంబర్ మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసిన కలిసిన నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు



**పినపాక ,మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీ లలో గెలుపొందిన నూతన సర్పంచ్ లు ప్రజలు, అధికారులు, ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం పినపాక మండలం ఈ.బయ్యారం గ్రామ సర్పంచ్ వాగబోయిన చంద్రావు, ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి, భూపాలపట్నం గ్రామ సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ శిరీష, టీ కొత్తగూడెం సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ రావిల్ల నరసమ్మ , దుగినేపల్లి సర్పంచ్ కిరణ్, ఉప సర్పంచ్ సందీప్ రాజ్, లు మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదము తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నూతన సర్పంచులను ఉపసర్పంచులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ బయ్యారం గ్రామ ఇన్చార్జి గంగిరెడ్డి వెంకటరెడ్డి, భూపాలపట్నం గ్రామ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, త్రిమూర్తులు, సీతయ్య, సాంబ శివరావు,టీ కొత్తగూడెం ఇన్చార్జి పాడి హేమంత్ రెడ్డి, దుగినేపల్లి ఇన్చార్జి కేశవార్జున్, బిల్లం సాంబ, సాగర్ రెడ్డి, సుంకరి రమణయ్య, తోపాటు విజయానికి తోడ్పడిన ప్రతీ కార్యకర్తలను, నాయకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీల వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో మంచి పేరు తెచ్చుకోండి



**బూర్గంపహాడ్ మహా:** గ్రామ అభివృద్ధిలో పోటీపడి మంచి సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 13 పంచాయతీలలో గెలుపొందిన సర్పంచుల సన్మాన కార్యక్రమం ఆ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం మండల పరిధిలోని సారపాక పుష్కర వనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి 22 నెలల్లో చేసి స్థానిక ఎన్నికలకు వెళ్ళామని అన్నారు. బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న పద్దెనిమిది పంచాయతీలలో ఐదు పంచాయతీలను ఏకగ్రీవము చేసుకున్న ఘనత మన ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఏకగ్రీవం కాలేదని గుర్తు చేశారు. మిగిలిన 13 పంచాయతీలలో నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెండు పంచాయతీలు మినహా మిగిలిన అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలిచారని మిగిలిన రెండు పంచాయతీలైన మోతే కోయగూడెం మన మిత్రపక్షమైన టిడిపి బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలుపేమని పేర్కొన్నారు. కాగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలు మనకు మనమే పోటీపడి చరిత్రలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామం లో వర్గాలుగా విడిపోయి పోటీ చేయడంతో అది టిఆర్ఎస్ పార్టీకి గెలుచుకోవడం మన అనైక్యతకు నిదర్శనం అని భవిష్యత్తులో ఎటువంటి వర్గాలకు అవకాశం లేకుండా అందరం ఐక్యతగా పనిచేయాలని నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల నిధులను కేటాయించారని గుర్తు చేశారు.